క్లుప్తంగా

పోలీసులకు అభినందన

దేవరకద్ర(చిన్నచింతకుంట): మండల ఎస్‌ఐ ఆర్.శేఖర్, కోర్టు కానిస్టేబుల్ శివకుమార్‌లు పోలీసు స్టేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఎక్కువ కేసులు లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు వారిని జిల్లా జడ్జి పాపిరెడ్డి శనివారం వారిని అభినందించారు. అప్రిసియేసన్ సర్టిఫికెట్లు అందజేశారు.

ఆలయాభివృద్ధికి సహకరించాలి



అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని శివమారుతి రామాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆలయ కమిటీ చైర్మన్ గిన్నె రాంచంద్రయ్య కోరారు. రూ.50వేల విలువ చేసే వంట సామగ్రిని శనివారం ఆలయానికి అందించారు. కార్యక్రమంలో సుధాకర్‌చారి, ఆంజనేయులు, తిరుపతయ్యగౌడ్, మహేందర్, కొండయ్య, నర్సింహ, గిన్నె శేఖర్, మధు, కృష్ణ, నిశాంత్‌గౌడ్, రాజు, వంశీ తదితరులు ఉన్నారు.

కందిపంట రక్షణకు చర్యలు తీసుకోండి



మహమ్మదాబాద్: కందిపంటను తెగుళ్ల ఆశిస్తే నష్టపోయే ప్రమాదం పొంచి ఉందని.. రక్షణకు చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి నరేందర్ సూచించారు. శనివారం జూలపల్లి పంటలను పరిశీలించి.. సస్యరక్షణకు పలు సూచనలు చేశారు. స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి వినియోగించుకోవాలి

నవాబుపేట: ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీడీఓ జయరాంనాయక్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

బతుకమ్మల నిమజ్జనానికి ఏర్పాట్లు

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని బతుకమ్మ నిమజ్జనం కోసం 14వ వార్డులోని నల్లకుంట మినిట్యాంక్ బండ్ వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం జేసీబీ సాయంతో పిచ్చిమొక్కలు తొలగించి చదును చేశారు. బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. కౌన్సిలర్ కోనేటి పుష్పలత పర్యవేక్షించారు.

నివాళి

స్టేషన్ మహబూబ్‌నగర్: రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తంరెడ్డి ఇటీవలే మృతిచెందారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లిలో శనివారం మంత్రి సోదరి నివాసంలో జరిగిన చిన్నకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రిని పరామర్శించారు.

ఆర్టీసీ అమరవీరులకు..

స్టేషన్ మహబూబ్‌నగర్: ఐదేళ్ల క్రితం జరిగిన ఆర్టీసీ సమ్మె కాలంలో అమరులైన కార్మికులకు స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట శనివారం నివాళులర్పించారు. యూనియన్ల నాయకులు సాయిరెడ్డి, వీరాంజనేయులు, నాగేందర్‌గౌడ్, విజయ్‌బాబు, భానుప్రకాశ్, వీపీఎస్ గౌడ్, నాగరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి తీవ్రగాయాలు

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని 44వ నంబర్ జాతీయ రహదారిపై శనివారం ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల వివరాల ప్రకారం..జడ్చర్లకు చెందిన శివ కొమిరెడ్డిపల్లి సమీపంలోని ఓ హోటల్‌లో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. విధుల నిమిత్తం జడ్చర్ల నుంచి శివతో పాటు మరో యువకుడు ప్రవీణ్ కలిసి బైక్‌పై హోటల్‌కు వెళ్తున్నారు. మార్గమధ్యలో మూసాపేట వద్ద ముందున్న ఆటోను డ్రైవర్ నిర్లక్ష్యంగా మధ్య రోడ్డుపై సడన్ బ్రేక్ వేశాడు. దీంతో వెనుకే ఉన్న బైక్‌ను ఆటోకు తగలకుండా పక్కకు మళ్లించడంతో అదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరికి కాళ్లు, చేతులకు తీవ్రగాయాలై రక్తస్రావమైంది. క్షతగాత్రులను అంబులెన్స్‌లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. కాగా ఆటో డ్రైవర్ తప్పించుకుపోయాడు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాలు, మండలకేంద్రాల్లో మహిళలు బతుకమ్మలను అందంగా తయారు చేసి వాటి చుట్టూ ఆడిపాడుతూ ఉత్సాహంగా గడుపుతున్నారు. దేవరకద్రలో విద్యార్థులు బతుకమ్మ ఆడుతూ అలరించారు. జిల్లా కేంద్రంలోని కళాశాలల్లోనూ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి దంపతులు శనివారం భూత్పూర్‌లోని జూనియర్ కళాశాలల్లో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు.

- సాక్షినెట్‌వర్క్



బతుకమ్మ ఆడుతున్న అధ్యాపకులు, విద్యార్థినులు



భూత్పూర్‌లో ..



బతుకమ్మకు హారతి ఇస్తున్న అధ్యాపకులు



న్యూమోతీనగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



జిల్లా కేంద్రం వాగ్దేవీ కళాశాలలో..



నవాబుపేటలో..



దేవరకద్రలో..

అన్నపూర్ణాదేవిగా దుర్గమ్మ

సాక్షినెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. శనివారం అమ్మవారు చంద్రఘంటా దేవిగా.. శాకంబరిగా.. అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాకేంద్రంలోని 16 వార్డు కోటమైసమ్మ ఆలయం, తదితర రచోట్ల భక్తులకు అన్నదానం చేశారు. ప్రత్యేకపూజలు చేపట్టారు.



చిన్నచింతకుంటలో పూజలు చేస్తున్న మహిళలు



దేవరకద్రలో..



లక్ష్మీపల్లిలో..




అమిస్తాపూర్‌లో..



పర్వతాపూర్ మైసమ్మ



మోనప్పగుట్టలో..



జిల్లాకేంద్రంలోని 16వ వార్డులో..



మీనాంబరంలో..



కావేరమ్మపేటలో..

'మాదిగలను నమ్మించి మోసం చేస్తున్నారు'



ఎమ్మార్పీఎస్ నాయకుల సంఘీభావం

మహబూబ్‌నగర్ రూరల్: ఎస్సీ వర్గీకరణ లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం అంటే మాదిగలకు ద్రోహం చేయడమేనని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ నాయకులు అన్నారు. శనివారం స్థానిక ఎస్సీ కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని రాష్ట్రాలు చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిన గంట వ్యవధిలోనే సాక్షాత్తు అసెంబ్లీలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అన్ని రాష్ట్రాల కంటే ముందు చేస్తామని చెప్పి.. ప్రస్తుతం ఇస్తున్న ఉద్యోగ నియామకాల్లో పాటించడం లేదన్నారు. రేవంత్‌రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని ఎదుర్కోవడానికి మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చి ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 9న జిల్లాలోని అంబేడ్కర్ విగ్రహాలు, కలెక్టర్ కార్యాలయం వరకు నల్ల జెండాలతో భారీ ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నాయకులు టైగర్ రాజు, శ్రీరాములు, సురేష్, కేశవులు, రామచందర్, కాన్షీరాం, కొండన్న, రాజారామ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలని వినతి

మహబూబ్‌నగర్ రూరల్: దివిటిపల్లి డబుల్ బెడ్ రూంల కాలనీ గుండా దివిటిపల్లి రైల్వేస్టేషన్‌కు రావడానికి రహదారితో పాటు అండర్‌పాస్ కింద వర్షపు నీరు నిల్వ కుండా చూడాలని నాయకులు అన్నారు. ఈ మేరకు డబుల్‌బెడ్ రూంల కాలనీ పోరాట వేదిక ఆధ్వర్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ నాగ్యానాయక్, మహబూబ్‌నగర్ రైల్వేస్టేషన్ మేనేజర్ ప్రశాంత్‌కుమార్‌లను శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వేదిక కార్యదర్శి మోహన్, నాయకులు బాలచందర్, ఆనంద్, రాములు, రఘు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తాగునీటి సమస్యను రానివ్వొద్దు

అడ్డాకుల: గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా గ్రామ మంచినీటి సహాయకులు పని చేయాలని మిషన్ భగీరథ ఈఈ పుల్లారెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని అన్ని గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీల మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజైన శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. నీటి సరఫరాలో చేపట్టాల్సిన జాగ్రత్తల గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు శ్రీనివాస్, కృష్ణయ్య, డీఈఈ నాగరాజు, ఏఈలు ఉమేర్, రాజు, వాటర్ క్వాలిటీ కన్సల్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈఈ పుల్లారెడ్డి

అభ్యర్థులకు పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు అన్ని పుస్తకాలు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర గ్రంథాలయ సంస్థల చైర్మన్ రియాజ్ పేర్కొన్నారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని రాంమందిర్ చౌరస్తాలోని గ్రంథాలయాన్ని సందర్శించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రణాళిక బద్ధంగా చదవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా చైర్మన్ మల్లు నర్సింహరెడ్డి, కార్యదర్శి మనోజ్‌కుమార్, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



రాంనగర్ లైబ్రరీలో అభ్యర్థులతో రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రియాజ్

పండ్ల విక్రయదారుకు రూ.5 వేల జరిమానా

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ఓ బండిపై పండ్లు విక్రయించే వ్యక్తికి మున్సిపల్ అధికారులు రూ.ఐదు వేల జరిమానా విధించారు. వివరాలిలా ఉన్నాయి. స్థానిక 18వ వార్డు పరిధిలోని అరబ్‌గల్లీకి చెందిన మహమ్మద్ ఉమర్ కొన్నాళ్లుగా పట్టణంలో బండిపై పండ్లు విక్రయిస్తున్నాడు. ఎప్పటిలాగే ఈనెల 4వ తేదీ రాత్రి ఈ బండిని మరొకరికి అప్పగించాడు. మార్కెట్ ఏరియాలోని మండి నుంచి మూడు కేస్లలో డ్రాగన్ ఫ్రూట్స్, సంత్రాలను తెప్పిస్తుండగా మార్గమధ్యంలోని పాత బస్టాండు దాటాక రోడ్డు పక్కనున్న డ్రెయినేజీలో పడిపోయాయి. సదరు వ్యక్తి వాటిని పైకి తీసుకొస్తుండగా చుట్టుపక్కలవారు గమనించి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. వాటిని ఎవరికైనా అమ్మితే అనారోగ్యం పాలవుతారని వాపోయారు. స్పందించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వజ్రకుమార్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి అక్కడికి చేరుకుని మహమ్మద్ ఉమర్‌ను పిలిపించి రూ.ఐదు వేల జరిమానా వసూలు చేశారు. అనంతరం 3 కేస్ల పండ్లను కోయిల్‌కొండ ఎక్స్ రోడ్డులోని డంపింగ్ యార్డుకు తరలించారు.

దొంగలను పట్టుకున్న పోలీసులు

అడ్డాకుల: మండలంలోని పొన్నకల్ శివారులో ఉన్న సోలార్ విద్యుత్ పరిశ్రమ వద్ద ఇటీవల గుర్తు తెలియని దొంగలు కాపర్ వైరును చోరీ చేశారు. పరిశ్రమ మేనేజర్ నరేష్ శుక్రవారం ఠాణాలో ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టిన పోలీసులు ఇద్దరు దొంగలను పట్టుకున్నారు. హైదరాబాద్‌లోని దుండిగల్‌కు చెందిన దండ్ల రాజు, మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని షాషాబ్‌గుట్టకు చెందిన మహ్మద్ ఫారూక్ సిద్దిక్‌ను శనివారం అదుపులోకి తీసుకుని విచారించినట్లు ఎస్‌ఐ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఇద్దరిపై దొంగతనం కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం



సాక్షినెట్‌వర్క్: కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడి సేవలు అందించిన గడ్డం వెంకట స్వామి సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ విజయేందిర అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన జయంతి నిర్వహించారు. వెంకటస్వామికి నివాళి అర్పించారు. అదనపు కలెక్టర్ మోహన్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా విద్యుత్ ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు సైతం నివాళి అర్పించారు.

పీయూ అధ్యాపకుడికి డాక్టరేట్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీలో ఎంబీఏ విభాగంలో అధ్యాపకుడు జావెద్ మహ్మద్ ఖాన్ బిర్ టికేంద్రజిత్ విశ్వవిద్యాలయం మణిపూర్ నుంచి డాక్టరేట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పీయూ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి శనివారం అభినందించారు. ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య, అర్జున్‌కుమార్, రవికుమార్ పాల్గొన్నారు.

సన్మానం

మహబూబ్‌నగర్ రూరల్ : సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్‌ను జాతీయ మాల మహానాడు స్టేట్ కో–ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం జిల్లా కార్యాలయంలో కార్యక్రమం చేపట్టారు. నాయకులు నాయకులు దాసు, ఆంజనేయులు, రవికుమార్, మహేందర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు..

దేవరకద్ర(చిన్నచింతకుంట): చిన్నచింతకుంట తహసీల్దార్‌గా ఎల్లయ్య శనివారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు మండల నాయకులు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

అడ్డాకుల: మండలంలోని తిమ్మాయిపల్లి తండాకు చెందిన మన్నెం, రాగ్యాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఎం.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఉదయం పొలం వద్ద ఇద్దరు కలిసి గొడవపడ్డారు. తర్వాత రాత్రి ఇంటి వద్ద భోజనం చేసిన తర్వాత మళ్లీ ఒకరినొకరు తిట్టుకున్నారు. దీంతో శనివారం ఇద్దరు ఒకరిపై మరొకరు ఠాణాలో ఫిర్యాదు చేసుకోవడంతో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఎస్ఎస్ఆర్ ఫర్నీచర్ దుకాణం ప్రారంభం

పాలమూరు: జిల్లా కేంద్రంలోని ఏనుగొండ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్ఆర్ ఫర్నీచర్ దుకాణాన్ని శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం దుకాణం యాజమాని ఎండి ఉస్మాన్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన ఫర్నీచర్ దుకాణంలో అన్ని మోడల్స్, వివిధ రకాల ఫర్నీచర్ అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కోత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు.



పట్టణంలో సభ్యత్వ నమోదు

పాలమూరు: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో శనివారం రాత్రి బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా పలువురికి నూతనంగా బీజేపీ సభ్యత్వ నమోదు చేయించారు.ఆ తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ డిజిటల్ సభ్యత్వ నమోదుపై పార్టీ కార్యకర్తలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

⇨ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని దొడ్డలోనిపల్లిలో ఉన్న రెడ్డి హాస్టల్‌లో శనివారం రాత్రి రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మలో ఎంపీ డీకే అరుణ పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే భార్య ప్రసన్నతో కలిసి ఎంపీ బతుకమ్మ ఆడారు.

నిందితుడికి రిమాండ్

జడ్చర్ల: మహిళను బెదిరించి దాడి చేసిన ఘటనలో శనివారం ఓ నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ చంద్రమోహన్ తెలిపారు. స్థానిక నిమ్మబాయిగడ్డకు చెందిన మహిళపై ఇందిరానగర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ శివకుమార్ అలియాస్ బద్రి దాడి చేశాడన్నారు. ఆమె అసభ్యంగా ప్రవర్తించాడని పేర్కొన్నారరు. ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

ముగిసిన ఉపవాస దీక్షలు

స్టేషన్ మహబూబ్‌నగర్: దేవునిలో ఉజ్జీవంగా రాణించేందుకు కృషి చేయాలని హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ జెర్మియా అన్నారు. రెమా వర్షిప్ సెంటర్ పాస్టర్ బీఎస్.పరంజ్యోతి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఉపవాస దీక్ష ప్రార్థనలు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా జెర్మియా ప్రసంగించారు. జిల్లా వ్యాప్తంగా దైవసేవకులతోపాటు పాస్టర్లు పరంజ్యోతి, వేదాంతి, తిమోతి, జయపాల్, బాల్‌రాజు, జోయల్‌బాబు, సంఘ పెద్దలు దేవయ్య, శ్యాంసుందర్, లక్ష్మన్న, భరత్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమించాలని బాలికకు బెదిరింపులు


మహబూబ్‌నగర్ క్రైం: నిత్యం రోడ్డు వెంట నడుచుకుంటూ కళాశాలకు వెళ్తున్న ఓ బాలికను ప్రేమించాలని బెదిరిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు అయ్యింది. టూటౌన్ ఎస్‌ఐ ఓబుల్‌రెడ్డి కథనం ప్రకారం.. జిల్లాకేంద్రంలోని న్యూటౌన్‌లో ఏరియాలోని ఓ హాస్టల్‌లో ఉంటూ కళాశాలకు నిత్యం నడుచుకుంటూ వెళ్తున్న ఓ బాలికను సదరు వ్యక్తులు ప్రేమించాలని తరచూ వెంటపడి వేధిస్తున్నారు. దీంతో పాటు చంపుతామని బెదిరిస్తున్నారు. దీంతో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెల్లడించారు.

'నాలాను పూడ్చి అక్రమాలకు పాల్పడ్డారు'

జడ్చర్ల: బాలానగర్‌లో పెద్ద చెరువు నాలాను పూడ్చడంతో పాటు సర్వే నంబర్ 118/పీలో పలు అక్రమాలకు పాల్పడిన ఉదంతంపై తమ ఫిర్యాదు మేరకు.. కలెక్టర్ ఏర్పాటు చేసిన అధికారుల బృందం విచారణ చేసి వాస్తవాలను ధ్రువీకరించిందని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కొందరు చెరువు నాలాను పూడ్చి దిశను మార్చేశారని అన్నారు. 1.67 లక్షల టన్నుల మట్టిని అక్రమంగా బయటి ప్రాంతం నుంచి తెచ్చి పోశారని.. వైకుంఠదామాన్ని ధ్వంసం చేశారని పేర్కొన్నారు. కాగా తమ ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలతో ఆర్డీఓ నవీన్, ఇరిగేషన్ ఈఈ సీహెచ్ ఉదయ్ శంకర్, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ ఎస్.కృష్ణారావు, మైన్స్ డీడీ కే.నర్సింహ్మారెడ్డి విచారణ చేశారన్నారు. అంతేగాక చుట్టుపక్కల రైతులు, తదితరులను విచారించిన కమిటీ తమ నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించిందన్నారు. ఈ సర్వేనంబర్‌లో అసైన్డ్ భూమి ఉన్నా గతంలో అధికారులు ఎన్‌ఓసీ ఇచ్చారని, దానిపై కూడా విచారించారని తెలిపారు. గతంలో ఇచ్చిన ఎన్‌ఓసీని రద్దు చేసి మట్టితో పూడ్చిన నాలాను తిరిగి యధాతథంగా చేయాలని డిమాండ్ చేశారు.

డంపింగ్ యార్డు కోసం స్థల పరిశీలన

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: కొన్ని నెలలుగా కోయిల్‌కొండ ఎక్స్‌రోడ్డులోని డంపింగ్ యార్డును ఆనుకుని భూత్పూర్–చించోళి జాతీయ రహదారి పనులు కొనసాగుతున్నాయి. దీంతో డంపింగ్ యార్డుకు స్వచ్ఛ ఆటోలు, మున్సిపల్ ట్రాక్టర్లు లోపలికి వెళ్లేందుకు మార్గం లేకుండా పోయింది. ఈ క్రమంలోనే విడిగా అప్రోచ్ రోడ్డు కోసం పలుసార్లు స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఎస్‌హెచ్‌ఏఐ, మున్సిపల్ అధికారులు పరిశీలన జరిపారు. చివరకు వీరన్నపేట నుంచి డంపింగ్‌యార్డు వరకు అర కిలోమీటరు అప్రోచ్ రోడ్డు కోసం సుమారు రూ.50 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఇందులో భాగంగా తాజాగా శనివారం మరోసారి మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి, ఎంఈ యు.బస్వరాజ్, ఏఈ నుస్రత్ మొహియుద్దీన్ అక్కడికి వెళ్లి చదును చేయాల్సిన ప్రాంతాన్ని పరిశీలించారు.



స్థల పరిశీలనలో పాల్గొన్న అధికారులు